సుమారు 500 టన్నుల పిడిఎస్ రైస్ 3 లారీలు, డిసిఎం సీజ్



5 లో


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 17 ఏప్రిల్, 2024 | పేజీలు : 06


## ఎస్సారెస్పీ భూమిలో అక్రమంగా మొరం తవ్వకాలు

* మట్టిని మాయం చేస్తున్న వ్యాపారులు
* పట్టించుకోని అధికారులు



**ప్రజాపక్షం/సంగెం :** అనుమతి లేకుండా అడ్డగోలుగా మొరం తవ్వకాలు అక్రమంగా దందా సంగెం మండలంలో జోరుగా సాగుతోంది. తిమామపురం పల్లె ప్రకృతి వనం సమీపంలోని ఎస్సారెస్పీ భూముల్లో ఎలాంటి అనుమతి లేకుండా సోమవారం రాత్రి జేసీబీలు ఉపయోగించి తవ్వకాలు చేపడుతూ అక్రమార్కులు అక్షల సొమ్ము చేసుకుంటున్నారు. ఇదంతా చూస్తున్న సంబంధిత అధికారులు నోరు మెదపడం లేదు. దీంతో వారి వ్యాపారం మూడు టిప్పర్లు.. ఆరు ట్రాక్టర్లుగా సాగుతోంది. అక్రమంగా మొరం తవ్వకాలు చేపడుతున్న వారికి అధికార పార్టీ నాయకుల అండదండలు ఉండటంతోనే మొరం తవ్వకాలు యదేచ్ఛగా సాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎస్సారెస్పీ భూములపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఎస్సారెస్పీ భూముల్లో, ఎస్సారెస్పీ కాలువ గట్లపై ఉన్న మొరం తవ్వకాలు గత కొంత కాలం నుంచి యదేచ్ఛగా తవ్వకాలు జరుపుతున్నా అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఎస్సారెస్పీ భూముల్లో మట్టి తవ్వకాలు జరుపుతున్న సంబంధిత అధికారులకు తెలిసినా తెలియనట్లుగా నటన చేస్తూ కాలం గడుపుతున్నారని ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వెల్లి వెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు మట్టి తవ్వకాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకొని, నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## అంగరంగ వైబవంగా సీతారాముల ఎదురుకోళ్లపూజలు



**ప్రజాపక్షం/ఏటూరునాగారం :** మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో మంగళవారం పసుపు దంచుట కార్యక్రమం అంగరంగా వైభవంగా జరిగింది. ఈనెల 17వ తేదీన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం సందర్భంగా కల్యాణ వేడుకల్లో భాగంగా గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున హాజరై పసుపుకొమ్ములను దంచి పసుపు, బియ్యంతో తలంబ్రాలను తయారు చేశారు. ఉదయం అడవి నుంచి పాలపొరకను తీసుకువచ్చి రామాలయంలో ఏర్పాటు చేసిన పచ్చని పందిరిపై కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు అలంకరించారు. అనంతరం నిత్యారాధణ, అభిషేకం, ఆరగింపు, పుణ్యాహవచనం, రక్షాబంధనం, అంకూర్పారణ హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. అలాగే భద్రాచలం నుంచి తీసుకువచ్చిన ముత్యాల తలంబ్రాలను మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం నుంచి మేళతాళాలతో నృత్యాలు చేస్తూ ఆలయానికి చేరవేశారు. ఈ తలంబ్రాలను బుధవారం జరగబోయే కల్యాణవేడుకల్లో వినియోగించనున్నట్లు అర్చకులు యల్లాప్రగడ నాగేశ్వర్‌రావు శర్మ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పోగుల లక్ష్మీనారాయణ, వేణుగోపాల్ లాహోటీ, తాదూరి రఘు, కమిటీ సభ్యులు గంపల శివకుమార్, గాడిచర్ల సాంబయ్య, దీనంబంధుస్వామి, శ్రీను, బ్రహ్మం, సదానందం, శ్రీను, సంతోష్, ప్రసాద్, సంతోష్, రాజేష్, రమేష్, వినయ్ పాల్గొన్నారు.

# వరంగల్ ఎంపి ఓట్ల కోసం తోడుదొంగలు వస్తున్నారు జాగ్రత...

రాహుల్‌గాంధీని ప్రధానిగా చేద్దాం

బిఆర్ఎస్ ముఖ్యమంత్రి కెసిఆర్ ఏఒక్కనాడు అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు

ఎంఎల్ఎ కడియం శ్రీహరి



**ప్రజాపక్షం/వేలేరు :** త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఓట్లు అడగడంకోసం తోడుదొంలు వస్తున్నారు ఒకరు అక్రమంగా భూములు సంపాదించుకున్నఆరూరి రమేష్,మరొకరు ధళితబంధు పేరుతో ధళితులను మోసం చేసి లక్షలాధి రూపాయలు అక్రమంగా సంపాదించిన మాజిఎంఎల్ఎ తాటికొండ రాజయ్య,మరొకరు బిఆర్ఎస్ ప్రభుత్వంలో అక్రమంగా పేదల భూములు లాక్కోవడమేకాకుండా యూనివర్సిటీని,కాలేజీలను స్థాపించుకోవడమేకాకుండా దేవాదుల నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ల వద్ద కోట్లాది రూపాయలు తీసుకున్నఅత్యంత అవినీతి పరుడు పల్ల రాజేశ్వర్‌రెడ్డి,పార్లమెంట్ ఎన్నికల ఓట్లు అడగడంకోసం వస్తున్నారు స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజలు జాగ్రత్తగా ఉండాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎంఎల్ఎ కడియం శ్రీహరి మంగళవారం వేలేరు మండలంలోని శోడషపల్లి గ్రాశివారులోని ఎస్ఎస్ ఫన్క్షన్‌హాల్‌లో టిపిసిసి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిర ఆద్వర్యంలో జరిగినకాంగ్రేస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశంలో మాట్లాడారు,స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం అభివృద్ధికోసం అనునిత్యం క్రుషిచేశానని నానియోజకవర్గంలో ఎన్నడూ ఎలాంటి తప్పు చేయలేదని అన్నారు.నియోజకవర్గంలో ధళితుడైయుండి ధళితుల వద్దనే లక్షల రూపాయలు వసూలు చేసి బిఆర్ఎస్ కుఓటువేయాలని ఎలా అడుగుతున్నారని రాజయ్యను ప్రశ్నించారు,పర్వతగిరి నియోజకవర్గంలో అక్రమంగా భూములను స్వాధీనం చేకున్న ఆరూరి రమేశ్ నీవు కులాలను గూర్చి మాట్లాడుతావా నీకు కాస్త జ్ఞానంఉందా సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందని మహిళలకు కులం ఇంటిపేరు మారదని నిజం తెలుసుకోమనితెలిపారు ఈముగ్గరూ అవినీతిలో కూరుకున్నారని నియోజకవర్గంలో ఎక్కడైనా మాట్లాడడానిక సిద్దంగా ఉన్నా. టిపిసిసి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఇందిర మాట్లాడుతూ. కాంగ్రేస్ పార్టీ పేదప్రజలకోసం అనునిత్యం పనిచేస్తుందని టిపిసిసి స్టేషన్‌ఘన్‌పూర్ ఇంచార్జ్ ఇందిర మాట్లాడుతూ రాష్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని నియోజకవర్గం మొత్తం కాంగ్రేస్‌పార్టీనే కావాలని అనుకున్నానని ఇప్పుడు కడియం శ్రీహరి కాంగ్రేస్ పార్టీలో చేరడంవలన నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీ దాదాపుగా ఖాళీఅయినట్టేనని కాంగ్రేస్ పార్టీలో వర్గబేధాలు లేకుండా కలిసికట్టుగా ఉండి కాంగ్రేస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య ను అత్యంత మెజార్టీతో గెలిపించుకొని రాహుల్‌గాంధీని ప్రధానిగా చేయడం కోసం ప్రతిఒక్క కాంగ్రేస్ కార్యకర్త క్రుషిచేయాలని కోరారు..

### భారీగా బిఆర్ఎస్ నుండి కాంగ్రేస్‌లో చేరికలు...

వేలేరు మండలంలోని వివిధగ్రామాలలోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,మాజీసర్పంచ్‌లు,ఉపసర్పంచ్‌లు,కార్యకర్తలు అధికసంఖ్యలో ఇందిర ఆద్వర్యంలో కడియం శ్రీహరి చేతులమీదుగా కాంగ్రేస్ పార్టీలో చేరారు కార్యక్రమంలో ఎంఎల్ఎ కడియం శ్రీహరి,టిపిసిసి స్టేషన్‌ఘన్‌పూర్ ఇంచార్జ్ ఇందిర,ఎంపిపి సమ్మిరెడ్డి,జడ్‌పిటిసి పిట్టల శ్రీలత,కత్తి సంపత్,మల్కిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి,కీర్తి వెంకటేశ్వర్లు,మల్లికార్జున్,సద్దాంహుస్సేన్ తదితరలు పాల్గొన్నారు.

## కెయూ సిఐని కలిసిన స్వేరో నాయకులు



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** కమలాపూర్ మండలం కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో సీఐగా విధులు నిర్వహించిన సంజీవ ఇటీవల కమలాపూర్ పోలీస్‌స్టేషన్ నుంచి బదిలీపై కాకతీయ యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్‌లో సీఐగా సంజీవ నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్వేరో రాష్ట్ర కన్వీనర్ చాతల సదానందం, నాయకులు సౌరం సమ్మయ్య, కొయ్యడ సునీల్, ఉపాధ్యక్షులు కుమార్, ధర్మేష్, పాల్గొన్నారు.

## మంచినీటి సరఫరా సక్రమంగా చేయాలి



**ప్రజాపక్షం / నల్లబెల్లి :** ప్రజలకు త్రాగునీటికి ఆ సౌకర్యం కలుగకుండా సక్రమంగా నీటి సరఫరా చేయ్యాలని వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల ప్రత్యేకాధికారి గోవిందరాజన్ పంచాయతి కార్యదర్శులకు సూచించారు . మంగళవారం మండలంలోని రుద్రగూడెం ,మేడేపల్లి ,రాంపూర్ గ్రామాల్లో మంచినీటి సరఫరాపై పర్యవేక్షణ చేశారు . ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి గోవిందరాజన్ మాట్లాడుతూ వేసివిలో ప్రజలకు ఏలాంటి త్రాగునీటికి ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు . ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జి.నరసింహమూర్తి ,ఎంపిఓ కూచన ప్రకాష్ ,పంచాయితి కార్యదర్శులు పద్మనాభస్వామి ,రంజిత్ ,శ్రవణ్ తదితరులు పాల్గోన్నారు .

## శివాలయంలో అభివృద్ధి పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/జఫర్గడ్ :** జఫర్గడ్ మండల కేంద్రంలోని ఉమా నీలకంఠ శివాలయంలో గజ స్థంభ ప్రతిష్ట కోసం అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జెసిబి తో పురాతన ద్వజస్థంబాన్ని తొలగించారు. అనంతరం గ్రామ ఆలయాల అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు మాజీ సర్పంచ్ నల్ల భీమ్ లక్ష్మీనారాయణ పరామర్శించడం జరిగింది. పనులను తొందరగా నమస్తే పూర్తి చేసి 22 పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు బిక్షపతి, రాజు, రవి, దాసు, యాకయ్య, కృష్ణ, శంకర్, సోమనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## వద్దిరాజు రవిచంద్రకు ఘనంగా స్వాగతం

**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** రాజ్యసభ సభ్యులుగా రెండోసారి ప్రమాణస్వీకారం చేసి మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి మొదటి సారిగా విచ్చేసిన వద్దిరాజు రవిచంద్రకు ఘనంగా స్వాగతం పలికి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు కవిత, ఎమ్మెల్సీలు సత్యవతి రవీందర్ మున్సిపల్ చైర్మెన్ డాక్టర్ తదితరులు.

## మనో విజ్ఞాన శాస్త్రంలో కందాల రామయ్యకు డాక్టరేట్



**ప్రజాపక్షం/హన్మకొండ :** హన్మకొండ నివాసి అయిన ములుగు జిల్లాలోని అబ్బాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో గణిత ఉపాధ్యాయునిగా పని చేస్తున్న కందాల రామయ్య ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి మనో విజ్ఞాన శాస్త్రంలో డాక్టరేట్ అందుకున్నట్లు ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షల విభాగం సంచాలకులు ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ సైకాలజీ విభాగ అధిపతి ఆచార్య వల్లూరి రామచంద్రం పర్యవేక్షణలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఒత్తిడిని అధిగమించే విధానాలపై ఉద్వేగ ప్రజ్ఞ,వృత్తిపరమైన ఒత్తిడి మరియు మూర్తిమత్వం అనే అంశంపై కందాల రామయ్య పరిశోధన పూర్తి చేశారు. తన పరిశోధనలో భాగంగా ఉపాధ్యాయుల సమస్యలు తెలిసిన వాడిగా విస్తృత పరిశోధనలు చేసి జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో పాల్గొని, పలు జర్నల్స్‌లో పరిశోధన పత్రాలు ప్రచురించారు. ఈ సందర్భంగా కందాల రామయ్యను ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు అభినందించారు..

## ఒబిసి ఇంచార్జీగా జనార్ధన్‌కు అదనపు బాధ్యతలు



**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** రానున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని టిపిసిసి ఓబీసీ విభాగం చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ఆయా పార్లమెంట్ నియోజకవర్గాలలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను, ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలలోకి తీసుకెళ్లి పార్టీ తరుపున పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపు కోసం ఓబీసీ ఇంచార్జులను నియమించారు. కాగా ఇప్పటికే హన్మకొండ నుండి రాష్ట్ర ఒబిసి కో ఆర్డినేటర్‌గా ఉన్న బండారి జనార్ధన్ గౌడ్‌ను వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఒబిసి ఇంచార్జీగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ టిపిసిసి ఓబీసీ విభాగం చైర్మన్ నూతి శ్రీకాంత్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బండారి జనార్ధన్ గౌడ్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి రాష్ట్ర కాంగ్రెస్ తనకు అప్పగించిన అదనపు బాధ్యతలను చిత్త శుద్ధితో నిర్వర్తిస్తానని, తనను ఒబిసి ఇంచార్జీగా ప్రకటించినందుకు సీఎం రేవంత్ రెడ్డి, ఓబీసీ విభాగం చైర్మన్ నూతి శ్రీకాంత్ ,వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## సిపిఎం ఎంపి అభ్యర్థి జహంగీర్ నామినేషన్‌కు వేలాదిగా తరలిరండి



**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** భువనగిరి పార్లమెంట్ సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్ నామినేషన్‌కు వేలాది మందిగా తరలిరావాలని సీపీఎం రాష్ట్ర కమిటి సభ్యులు ఎంవీ రమణ పిలుపునిచ్చారు. మంగళవారం నాడు సీపీఎం కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం రామగల్ల అశోక్ అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా రమణ మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల హక్కులను కాపాడాలని కోరుతూ అనునిత్యం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్న సీపీఎం పార్టి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను అధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపాలని పిలుపునిచ్చారు. పోరాటాల గడ్డ భువనగిరి కోటపై ఎర్రజెండా ఎగరేయాలన్నారు. ఈనెల 19 న భువనగిరి పట్టణంలో ప్రజలంతా పేర్చుకొని నామినేషన్ కార్యక్రమానికి మండల ప్రజలు వేలాదిగా తరిరావాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటి సభ్యులు సుంచు విజేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల నాయకులు తాడెం రాములు, పర్వతం నర్సింహులు, సమ్మయ్య, బాలరాజు, మనోహర్, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మూరి నాయకత్వంలో చామల కిరణ్ గెలుపుకి కృషి చేస్తాం



**ప్రజాపక్షం /జనగామటౌన్ :** డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విజయానికి కృషి చేస్తామని కురుమ సంఘం బిల్డింగ్ కాంట్రాక్టు అసోసియేషన్ అధ్యక్షులు బాల్దె మల్లేశం అన్నారు. జిల్లా కేంద్రంలోని కురుమసంఘ కార్యాలయంలో యెంద్రు వైకుంఠం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలను ఆదుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారెంటీలను విజయవంతంగా అమలు చేయడం జరుగుతుందన్నారు.డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి నాయకత్వంలో కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడిలాగా పనిచేయాలన్నారు.ఈ సమావేశంలో కే.శ్రీనివాస్, సిద్దరాములు, రామచందర్, పవన్, ప్రవీణ్, మైసయ్య, ఉపేందర్, సిద్దులు, రాములు, పాల్గొన్నారు.

## కరపత్రాల పంపిణీతో బిజెపి ప్రచారం



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీకి ఓటు వెయ్యాలని వర్ధన్నపేట మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి అన్నారు. మంగళవారం ఇల్లంద గ్రామంలోని బూత్ నెంబర్ 220 కోఆర్డినేటర్ కత్తి రాజు సూచనలతో భూత్ అధ్యక్షులు సాతుపల్లి శంకర్, బూత్ కమిటీ సభ్యులతో బిజెపి జోరుగా ప్రచారం చేశారు. డోర్ టు డోర్ స్టిక్కరింగ్, కరపత్రాల పంపిణీ చేస్తూ,కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ నీ గెలిపించాన్నారు. ప్రచారం చేసిన ప్రతి చోట ప్రజలు సామాన్య ఓటర్లు సానుకూలంగా స్పందిస్తూ నరేంద్ర మోడీ కమలం పువ్వు గుర్తుకే తమ ఓటు వేస్తామని హామీ ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కృష్ణమూర్తి, నాయకులు పెండట మహంత్, దూడయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

## ఉచితంగా మజ్జిగ పంపిణీ

**ప్రజాపక్షం/తరిగొప్పుల :** మండు వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మండల కేంద్రానికి చెందిన చెన్నూరి మహిపాల్ ఆధ్వర్యంలో ఉచితంగా చల్లని మజ్జిగ పంపిణి కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆర్ఎస్ టిఫిన్ సెంటర్ ఎదురుగా ఉచిత మజ్జిగ పంపిణి కార్యక్రమం నిర్వహించి ప్రజలకు, వాహనదారులకు, పాదచారులకు మజ్జిగ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో విపరీతంగా కాస్తున్న ఎండలు, పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో రోడ్డుపై ప్రయాణిస్తున్న ప్రజలకు ఉపశమనం కలిగించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తనకు తోడుగా ఉండి విజయవంతంగా నడిపించిన వారందరికి మహిపాల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్వతం పోలు, చెన్నూరి సురేష్, రమేష్, సామ్యూల్, సందీప్, రిపోర్టర్ రమేష్, శేఖర్, నవీన్, సంజీవ, జాన్సన్ పాల్గొన్నారు.

## ధాన్యం కోనుగోళ్లలో నాణ్యత పాటించాలి



**ప్రజాపక్షం /నల్లబెల్లి :** రైతులు యాసంగిలో పండించిన వరి ధాన్యం నాణ్యత పాటించి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కోనుగోళ్ల కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా వ్యవసాయాధికారి ఉషాధాయాల్ కోరారు . మంగళవారం నల్లబెల్లి మండలంలోని రేళకుంట ,రంగాపూర్ ,నల్లబెల్లి ,మేడేపల్లి గ్రామాలలో క్షేత్ర సందర్శన చేసి మండల కేంద్రంలో పురుగు మందుల దుకాణాన్ని తనీఖీ చేసి రికార్డులను పరిశీలించారు . ఈ సందర్భంగా జెడిఎ ఉషాదాయాల్ మాట్లాడుతూ వరి కోత నూర్పిడి సమయంలో ధాన్యంలో తేమ శాతం 23 నుండి 26 వరకు ఉంటుందని నూర్పి డి ఐన వెంటనే ధాన్యాన్ని టార్పాలిన్ లేదా ప్లాస్టిక్ పట్టాలపై ఆరబెట్టాలని గింజ రంగు మారకుండా జాగ్రత్త పాటించాలన్నారు . యాసంగిలో సన్న ధాన్యం పారాబాయిల్ చేయరు కనుక నూక కాకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి ఆర్.పరమేశ్వర్ ,జిల్లా అధికారులు పి.సారంగం, కృష్టారెడ్డి పాల్గోన్నారు .

## దేశాన్ని ప్రగతి పథంలో నడిపించే నాయకుడు పీఎం నరేంద్రమోదీ



**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** దేశాన్ని ప్రగతి పథంలో నడిపించే నాయకుడు పీఎం నరేంద్రమోదీ అని బచ్చన్నపేట బీజేపి మండల అధ్యక్షులు చిమ్ముల నరేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాలలో గడప గడపకు ప్రచారం నిర్వహించి పార్టీ నాయకులు బీజేపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, లబ్ధిపొందిన వారిని కలిసి మరోసారి కమలం పువ్వు గుర్తు మీద ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడవ సారి మోదీ పీఎం కావాలని దేశాన్ని అభివృద్ధి వైపు నడిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గుండు శ్రీను, మండల సీనియర్ నాయకులు సీతారాములు, బూత్ అధ్యక్షులు నర్సయ్య, ఐలయ్య, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** ప్రభుత్వ పాఠశాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు పోలీసులను ఆశ్రయించిన ఘటన వరంగల్ జిల్లాలో జరిగింది. మంగళవారం వర్ధన్నపేట మండలం ఇల్లంద లోని ప్రభుత్వ పాఠశాలలో కొందరు ఆకతాయిలు మద్యపానం, సిగరెట్ ,గుట్కా, పాను మసాలాలు సేవిస్తున్నారని స్థానిక పోలిస్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఆకతాయిల చేష్టలతో విద్యార్థులు విద్యను అభ్యసించే పరిస్థితి లేకుండా పోతుందని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణాన్ని అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై గ్రామంలో దండోరా వేయించడం ప్రస్తుతం చర్చనీ అంశంగా మారింది.

## చలివేంద్రం ప్రారంభించిన ఏసిపి

**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** ప్రజల దాహం తీర్చడం కోసం చలివేంద్రం ఏర్పాటు చేశామని వర్ధన్నపేట ఏసిపి అంబటి నరసయ్య అన్నారు. మంగళవారం వర్ధన్నపేట పోలీసుల ఆధ్వర్యంలో పెద్దన్నపేట మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని వర్ధన్నపేట వైసిపి నరసయ్య ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, వేసవికాలంలో వర్ధన్నపేట పట్టణ ప్రజల దాహం తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట సీఐ సూర్య ప్రకాష్, ఎస్ఐ ప్రవీణ్ కుమార్, సిబ్బంది సురేష్,నరసయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజుల మద్దతు కాంగ్రెస్ పార్టీకే

## మంత్రి వర్గంలో స్థానం కల్పిస్తామని సిఎం రేవంత్ హామీ పట్ల హర్షం



**ప్రజాపక్షం/గజ్వేల్ :** రాష్ట్ర మంత్రివర్గంలో ముదిరాజులకు అవకాశం కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడం పట్ల వర్గల్ లో ఆ సంఘ నేతలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తలారి బిక్షపతి ముదిరాజ్, వర్గల్ మండల శాఖ అధ్యక్షులు శ్రీరాం నర్సింలు ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజుల చిర కాల సమస్యలపై శాశ్వత పరిష్కార దిశలో కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ముందడుగు వేస్తున్నట్లు స్పష్టం చేశారు. నారాయణపేట ఎన్నికల బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 15 శాతం ఉన్న ముదిరాజులకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. ఆయితే వారి చిరకాల కోరిక రిజర్వేషన్ బీసి డి నుంచి బీసీఏ లోకి ముదిరాజ్ కులం మార్చే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆలాగే ముదిరాజులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి పదవి కేటాయిస్తామని, కార్పొరేషన్ కు అధిక నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఆగస్టు 15వ తేదీలోగా పరిష్కరించనున్నట్లు హామీ ఇవ్వడం హర్షనీయమని కొనియాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక స్థానాలలో గెలిపించి పార్లమెంటుకు పంపించే బాధ్యత ముదిరాజ్ జాతిపై ఉందని అన్నారు. మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ను గెలిపించుకోవడంతోపాటు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకీ మద్దతుగా ముదిరాజ్ లు తీర్మానాలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం నేతలు పసుల లింగం ముదిరాజ్, నాగిరెడ్డిపల్లి నర్సింలు ముదిరాజ్, తీగుల్ల రాముల ముదిరాజ్, చెన్నయ్య ముదిరాజ్, నాగరాజు ముదిరాజ్ పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

## వారం రోజుల్లో ప్రతి ఇంటికి తాగు నీరందించాలి

### జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**ప్రజాపక్షం/కాటారం :** నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలని,వారం రోజుల్లో త్రాగు నీరందించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు.మంగళవారం మండలకేంద్రంలో అయ్యప్ప కాలనిలో ఇంటింటికి వెళ్లి త్రాగు నీటి సరరఫరా సక్రమంగా జరుగుతుందా అని అడిగి తెలుసుకున్నారు.ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులను భ్టి నీటి వినయోగంపై ఆరా తీసారు.నీటి సరఫరా సక్రమంగా అందడం లేదని పలువురు ఫిర్యాదు చేయడంతో అధికారులతో రివ్యూ నిర్వహించారు.వారం రోజుల్లో సమస్యలు లేకుండా నీటి సరఫరా జరగాలని అన్నారు.సరఫరా సమయంలో మోటార్లు బిగించి నీటి వినియోగానికి పాల్పడితే కేసు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్,ఎంపిడిఓ,మిషన భగీరథ ఇంజనీర్ పాల్గొన్నారు.

# ఫిష్ బ్రీడింగ్ పనులను సందర్శించిన ఏపిఓ గిరి




**ప్రజాపక్షం/మల్హర్ :** జయశంకర్ జిల్లా మల్హర్ మండలంలోని పెద్దతూండ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని ఊర చెరువులోని ఫిష్ బ్రీడింగ్ పనులను మంగళవారం సందర్శించన ఎపిఓ గిరి హరీష్ ఈ సందర్బంగా వారు కూలీలతో మాట్లాడుతూ కోలతల ప్రకారం పని చేస్తే ఒక్క రోజుకు 300 రూపాయలు వస్తాయని, అన్ని గ్రామ పంచాయతి లలో రోజు రోజుకి ఎండ తీవ్రత ఎక్కువగా వునందునా పని ప్రదేశం లో కూలీలకు మంచి నీళ్లు, నీడ పందిరి, మెడికల్ కిట్ ఏర్పాటు చేశామని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో టెక్నికల్ అసిస్టెంట్ రేగా శేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ అజ్మీర సంతోష్ మరియు కూలీలు పాల్గొన్నారు.

# గొల్లపల్లిలో శ్రీసీతారాముల కల్యాణ ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి/ కొండాపూర్ :** శ్రీ రామ నవమి పర్వదిన సందర్భంగా కొండపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలోని హన్మాన్ మందిరం ఆలయప్రాంగణంలో శ్రీ సీతారాముల కళ్యాణం ఆంగ రంగ వైభవంగా జరగనుంది. ఈ కాళ్యాణ ఉత్సవానికి అవసరమైన పట్టు వస్త్రాలు ,తలంబ్రాలు సిద్ధం చేశామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కాళ్యణోత్సవంలో భాగంగా ఉదయం 8 గంటలకు శ్రీ సీతారాముల ఊరేగింపు ,10.30లకు సీతారాముల కళ్యాణం, కన్నుల పండగగా జరగనుంది . భక్తులు, మహిళలు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు ,యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్ని స్వామి వారి కళ్యాణమహోత్సవాన్ని తిలకించి శ్రీ సీతా రామ చంద్రుల స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నారు.

# రైతన్నను రాజును చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

## కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** రైతన్నను రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డిసిసి అధ్యక్షులు, మాజీ ఎంఎల్ఏ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జనగామ వ్యవసాయ మార్కెట్‌లో గత పది రోజులుగా తలెత్తిన ధాన్యం కొనుగోలు సమస్యపై అధికారులతో చర్చించడం జరిగిందన్నారు. బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు కొనుగోళ్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవద్దని తెలిపిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్‌తో సహా అధికారులు అక్కడే ఉండి కొనుగోళ్లు జరిపించారన్నారు. నిత్యం మార్కెట్ యార్డులో ఉంటూ రైతులు పడుతున్న ఇబ్బందులపై స్పందిస్తున్న అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ధరల్లో కోత ఉంటున్నందున రైతులు తేమ శాతం 17 ఉండే విధంగా చూసుకోవాలన్నారు. దీని వలన మద్దతు ధర లభిస్తుందని, శ్రమకు తగిన ఫలితం పొందే అవకాశం ఉంటుందన్నారు. పచ్చి ధాన్యం తీసుకురావడం వలన కూడా సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయన్నారు. మార్కెట్ అధికారులు, సిబ్బందికి అధికారులు సహకరించాలన్నారు. ప్రభుత్వం వచ్చే వానాకాలం నుండి అదనంగా బోనస్ ఐదు వందల రూపాయలు చెల్లించనుందన్నారు. ఆగస్టు 15 వరకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారని, రైతులు ఆధైర్య పండకుండా ఉండాలని కోరారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట తప్పదని, అప్పుల భారాన్ని మోస్తూనే అన్ని వర్గాలకు మేలు జరిగే ఆరు గ్యారెంటీలను అమలు చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ రైతుల పక్షాణ ఉంటుంది తప్ప ఇతరుల పక్షాణ ఉండబోదన్నారు.

# సివిల్స్ ఫలితాలలో 554 ర్యాంక్ సాధించి ప్రతిభ చూపిన ప్రణయ్



**ప్రజాపక్షం/రఘునాథపల్లి :** యూపీఎస్సీ నిర్వహించిన సివిల్స్ పరీక్ష ఫలితాల్లో రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన కొయ్యడ ప్రభాకర్‌లక్ష్మి దంపతుల మూడవ కుమారుడు కొయ్యడ ప్రణయ్ కుమార్ అతి చిన్న వయస్సులోనే రెండవ ప్రయత్నంలోనే సివిల్స్‌లో 554వ ర్యాంక్ సాధించి ఎంతో మంది పేద విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాడు. ఈ సందర్భంగా అతని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ప్రణయ్ హైధరాబాద్ నాగారం గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ స్కూల్లో పదవ తరగతి వరకు విద్యను అభ్యసించిట్లు తెలిపారు. తర్వాత గజ్వేల్‌లో పాలిటెక్నిక్ పూర్తి చేసి ఆ తర్వాత కూకట్‌పల్లిలోని జేఎన్టీయూలో బీటెక్ ఎలక్ట్రానిక్ సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేశాడన్నారు. అనంతరం ఎలాగైనా సివిల్స్ సాధించాలన్న తపనతో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న బీసీ స్టడీ సర్కిల్‌లో చేరి సివిల్స్‌కు కొంతకాలం కోచింగ్ తీసకున్నాడన్నారు. అనంతరం యూపీఎస్సీ పరీక్షలు రాసి మొదట ప్రయత్నంలోనే ఆల్ఇండియా 884 వ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. అయినా తాను ఐఏఎస్ కావాలన్న దృఢ సంకల్పంతో మళ్లీ కష్టపడి చదివి యూపీఎస్సీ పరీక్షలు రాశాడు. రెండవ సారి వెల్లడించిన సివిల్స్ ఫలితాలలో ఆల్ ఇండియా లెవల్‌లో 554వ ర్యాంక్ సాధించి అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపించాడు ప్రణయ్‌కుమార్. తమ కుమారుడు సివిల్స్‌లో ర్యాంక్ ఆధించడం పట్ల కుటుంబ సభ్యులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. రఘునాథపల్లి గ్రామస్థులు సైతం ప్రణయ్ తల్లి దండ్రులకు అభినందనలు తెలియజేస్తున్నారు.

# మాజీ సిఎం కెసిఆర్‌ను కలిసిన వీరన్న



**ప్రజాపక్షం/లింగాలఘణపురం :** సిద్దిపేట జిల్లా ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో మాజీ సీఎం కేసీఆర్‌ని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర జాయింట్ సెక్రటరి ఏదునూరి వీరన్న మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు విద్యార్థి దశ నుంచి పార్టీకి వివిద హోదాలలో పనిచేసిన తీరును, వారి రాజకీయ ప్రస్తావన, తదితర అంశాలతో పాటు జిల్లా రకులకు చేసిన సేవలను మాజీ సీఎం కేసీఆర్‌కు వివరించడం జరిగింది. దీంతో కేసీఆర్ సంతోషించారు. నేటి యువత రాజకీయాలలో చురుకుగా పాల్గొని ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలించాలని వారు యువతకు సూచించారు.

# అంత్యక్రియలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ప్రజాపక్షం/మహా ముత్తారం :** ఐటి పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు, దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని నియోజక వర్గం లోని మహా ముత్తారం మండలం యత్నారం గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ కోశాధికారి బండి రాజు అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం వారి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మహా ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ లింగమల్ల శారద దుర్గయ్య, ఎంపీపీ రత్నం సుభద్రా, సడవలి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అట్టెం రమేష్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు, యత్నారం సర్పంచ్ చీడెం సుగుణ, రామోజీ, సీనియర్ నాయకులు కమ్మరి రాజన్న, యూత్ నాయకులు. రాజేందర్. తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఎంఎల్ఏ పరామర్శ



**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** గ్రేటర్ వరంగల్ పరిధిలోని 1వ డివిజన్ పెగడపల్లిలో మంగళవారం అనారోగ్యంతో మృతిచెందిన గొల్లెల మహేందర్ మృతదేహానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం అదే గ్రామానికి చెందిన గంద్రాతి భాగ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం 2వ డివిజన్ గుండ్లసింగారంలో మాదాసి సారయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. ఎమ్మెల్యే వెంట హసన్‌పర్తి మండలాధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, హన్మకొండ మండలాధ్యక్షుడు మాదాసి అజయ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెళ్ల తిరుపతి, డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఆరోగ్య పరీక్షలు

## డిస్టిక్ కో ఆర్డినేటర్ బీరెల్లి శశిధర్



**ప్రజాపక్షం/ఏటూరు నాగారం :** మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మంగళవారం లేబర్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి 20 రకాల ఉచిత ఆరోగ్య పరీక్షలను డిస్టిక్ కో ఆర్డినేటర్ బీరెల్లి శశిధర్ క్యాంపు కోఆర్డినేటర్ దుర్గం సాగర్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. లేబర్ కార్డు కలిగిన లబ్ధిదారుల నుండి రక్త మూత్ర నమూనాలను సేకరించారు. ఉచిత పరీక్షలతో పాటు, కార్డు రెన్యువల్ కూడా చేయడం జరిగింది. వారం రోజుల్లో ఆరోగ్య పరీక్ష ఫలితాలు లబ్ధిదారులకు పంపించడం జరుగుతుందన్నారు. 20 రకాల ఉచిత ఆరోగ్య పరీక్షలను లేబర్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్స్, ప్రభాకర్, అభిరామ్, వంశీకృష్ణ, మధు, శివ కృష్ణ, రాంప్రకాష్, వేణు, సౌజన్య, రేణుక, ప్రియదర్శిని స్పందన శిరీష పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన ఎంపిడిఒ రవి కుమార్

**ప్రజాపక్షం/కేసముద్రం :** మండలం ఎంపీడీవో బానోతు రవికుమార్ తాళ్ళపూసపల్లి గ్రామపంచాయతీని, తాళ్ల పూసపల్లి ఉన్నత పాఠశాలను సందర్శించారు, మన ఊరు మనబడి లో భాగంగా నిర్మించిన డైనింగ్ హాలు కు సంబందించి గ్రిల్స్ ఎందుకు నిర్మించ లేదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్పెషల్ ఆఫీసర్ కోట కనకయ్యను అడిగిహెచ్చరించారు. ఎంపీడీవో రవి కుమార్ తాళ్ళపూసపల్లి ఉన్నత పాఠశాలలో గల ఎంపీ ఎలక్షన్స్ సంబంధించిన పోలింగ్ బూత్ లను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందిస్తున్నారని హెచ్.ఎంకోట కనకయ్య ను అడిగారు. మధ్యాహ్న భోజన వసతులను కుక్ కం హెల్పర్ లు వండేటప్పుడు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని విద్యార్థిని విద్యార్థులకు రుచికర భోజనం అందించాలని పలు సూచనలు చేశారు. అలాగే అప్పుడే తయారుచేసిన రాగి జావాను ఎంపీడీఓ సేవించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోలాదర్గయ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు నసీరుద్దీన్ స్కూల్ స్టాఫ్, జిపి స్టాఫ్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి

### జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్



**ప్రజాపక్షం/లింగాలఘణపురం :** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు తొందరగా పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని సిరిపురం గ్రామంలో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోళ్లలో ఏమైనా సమస్యలున్నాయా, లారీలు రావడం, మిల్లు సమస్యలున్నాయా అని రైతులను, నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహశిల్దార్ వినయలత, ఏపీఎం శంకరయ్య ,సీసీ శ్రీకాంత్ రెడ్డి, పంచాయితి కార్యదర్శి శంకర్, కొనుగోలు కమిటి సభ్యులు రాధిక, లలిత, రైతులు పాల్గొన్నారు.

## ధాన్యానికి మద్దతు ధర కల్పించిన అధికారులు

**ప్రజాపక్షం/జనగామ టౌన్ :** మార్కెట్ యార్డుకు గత రెండు రోజులుగా వచ్చిన సరుకును జిల్లా యంత్రాంగం ఆదేశాల మేరకు వ్యాపారస్తులతో చర్చలు జరిపి నాణ్యత ప్రమాణాల మేరకు మద్దతు ధర కల్పించడం జరిగిందని జిల్లా మార్కెటింగ్ అధికారి బి నరేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాల ఆధారంగా సరైన ధర పొందినందుకు రైతులు కూడా సంతోషం వ్యక్తం చేశారన్నారు. ఈనెల 17న శ్రీరామనవమి, 18న జిల్లా యంత్రాంగం మార్కెట్ యార్డుకు సెలవు ప్రకటించిందని కావున రైతులు మార్కెట్‌యార్డుకు ఎలాంటి వ్యవసాయ ఉత్పత్తులు తీసుకురావొద్దని కోరారు. కావున రైతులు, మార్కెట్ వినియోగదారులు సహకరించాల్సిందిగా కోరారు.

## డిహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడిగా కాంతారావు ఎన్నిక

**ప్రజాపక్షం/భూపాలపల్లి టౌన్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా డిహెచ్‌పిఎస్ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడిగా మరాఠీ కాంతారావును ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారపాక అనిల్ కుమార్ తెలిపారు. డిహెచ్‌పిఎస్ జిల్లా సమితి సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మరాఠీ కాంతారావు, ప్రధాన కార్యదర్శి రాసపల్లి భద్రయ్య జిఉపాధ్యక్షులుగా నేరెళ్ల జోసెఫ్, పీక రవికాంత్, సహాయ కార్యదర్శులుగా పొనగంటి లావణ్య, మంద రవీందర్ కోశాధికారిగా పెద్దమాముల సంధ్య తో పాటు జిల్లా కార్యవర్గంగా 23 మందిని ఎన్నుకున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు మరాఠీ కాంతారావు మాట్లాడుతూ దళితుల హక్కుల కోసం ఉద్యమాలు చేస్తానని, దళితులపై దాడులకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి డిహెచ్‌పిఎస్ దళిత హక్కుల పోరాట సమితిని మరింత ముందుకు తీసుకవేళ్తానాని తెలిపారు.

# అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

### కొత్త హరిబాబు అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

### రైతుల కోసం వేసిన రోడ్లపై రాజకీయ కక్ష్య సాధింపు చర్యలు సిగ్గుచేటు

### మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** భూపాలపల్లి మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబును కక్ష సాధింపు చర్యతోనే కేసు పెట్టి అక్రమంగా అరెస్టు చేశారని, ఈ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని విఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భూపాలపల్లి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబును నిన్న రాత్రి హన్మకొండలో అక్రమ అరెస్ట్ చేయడం జరిగిందని ఈ అరెస్ట్ పై ఎస్‌పి, డిఎస్‌పి లను వివరణ కోరగా ఒక్క ల్యాండ్ విషయం పై విచారణ కొరకు అరెస్ట్ చేశామని చెప్పారన్నారు. ఆ కేసు ఏంటా అని పూర్వపరాలు వెలికి తీస్తే 2021 వ సంవత్సరంలో అనిల్ కుమార్ యాదవ్ అనే అతను కంప్లైంట్ ఇచ్చినట్లు చెప్తున్నారు. అసలు విషయం ఏంటి అంటే కాసీంపల్లి గ్రామ రైతులు వాళ్ళ పొలాల వద్దకు వెళ్ళాలి అంటే మోకాలి లోతు బురదలో నానా ఇబ్బందులు పడుతూ పంట పొలాలకు వెళ్తున్నాం. మాకు పంట పొలాలకు వెళ్లేందుకు రోడ్డు కావాలని కోరితే అందుకు స్పందించిన ప్రభుత్వం రైతుల మాట ప్రకారం వారి పొలాల్లో కొంత మేర నష్టం జరుతది అని తెలిసి, వాళ్ళ ఒప్పందం ప్రకారమే కాసీంపల్లి నుండి కుర్తి ఒర్రె వరకు 15 లక్షల రూపాయలను డిఎంఎఫ్‌టి నిధుల నుండి మంజూరు చేయించి, టెండర్ పిలవగా నంగావత్ సంధ్య పేరున టెండర్ రాగ పనులు ప్రారంభించి పూర్తి చేయడం జరిగిందన్నారు. అదే విధముగా టియుఎఫ్‌ఐడిసి నిధుల నుండి 25 లక్షలు మంజూరు చేసి కుర్తి ఒర్రె నుండి తుండ్ల రోడ్డు వరకు రోడ్డు వేయడం జరిగింది. ఇది కూడా టెండర్ ప్రక్రియ ద్వారా సమ్మయ్య అండ్ కో పాపయ్య పని పూర్తి చేయడం జరిగిందని, ఇది ఒక్క వ్యక్తి కొరకు వేసినది కాదు. ఇది అభివృద్ధిలో భాగంగా రైతుల డిమాండ్ మేరకు వేసిన రోడ్డు అని, ఇది జరిగింది కూడా ఇప్పటికీ దాదాపు 3 సంవత్సరాలు అయిందన్నారు. ఎప్పుడో జరిగిన విషయం పై నిన్న కేసు పెట్టడం అరెస్ట్ చేయడం సరికాదని అన్నారు. స్థానిక కౌన్సిలర్ గా ఉన్న హరిబాబును రైతులు రోడ్డు కావాలని కోరగా అక్కడ రోడ్డు పెట్టి ఉండవచ్చు అని, దీనికి ఇక్కడ సంబంధం లేని విషయంలో ఎ1 గా హరిబాబు ను, ఏ2 గా హరిబాబు తమ్ముడు దశరథంను పెట్టి కేసులు బనాయించి అరెస్టు చేశారని తెలిపారు. గత మూడేళ్లుగా ఇక్కడ అధికారులు లేరా, మూడేళ్ల కింద హరిబాబు చెట్లు తీసేసిన ఇంకా అని ఉంటే ఏమైనా చేసిన అప్పటి నుండి ఏమి చేశారని సూటిగా అధికారులను ప్రశ్నించారు. గత నెల రోజుల ముందు కూడా ఇలానే అరెస్టు చేసే ప్రయత్నం జరిగిందని, బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తల పై కేసులు బనాయించి అరెస్టు చేసి ఈ ఎన్నికల సమయంలో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. ఈ అరెస్టును మేము ఖండిస్తున్నాం అని అన్నారు. అదే విధంగా ఈ అక్రమ అరెస్టుపై సమగ్ర విచారణ చేపట్టి ఈ తప్పుడు కేసును విత్ డ్రా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు సెగ్గం సిద్దు, మాడ హరీష్ రెడ్డి, కరాటే శ్రీను, ముంజంపల్లి మురళి, జుమ్ములాల్ తదితరులు పాల్గొన్నారు.

## చామలకే మా మద్దతు : జనగామ కురుమ సంఘం

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరన్‌కుమార్‌రెడ్డికే మా మద్దతు ఉంటుందని జనగామ కురుమసంఘం నాయకులు ప్రకటించారు. మంగళవారం కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కురుమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు బాల్దె మల్లేశం, యెంద్రు వైకుంఠం మాట్లాడుతూ జనగామ నియోజకవర్గ ఇంఛార్జీ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నాయకత్వంలో జనగామ నియోజకవర్గంలో చామల కిరన్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం పనిచేస్తామన్నారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారెంటీలు అమలు చేయడంతో పాటు బడుగు, బలహీన వర్గాల కోసం పనిచేయడం జరుగుతుందన్నారు. దేశంలో రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కావడం వలన ప్రజలకు సమన్యాయం జరుగుతుందని, కార్పొరేట్ శక్తులకు కొమ్ము



కాసే పాలకుల పీడ విరగడవుతుందన్నారు. చామల కిరన్‌కుమార్‌రెడ్డికే తమ మద్దతు తెలుపుతు సంఘం నాయకులు అందరు ఆ పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కేడి శ్రీనివాస్, గాదరి సిద్దరాములు, రేవెల్లి రామచందర్, గాదరి పవన్, కళ్యాణి, సాయికిరన్, ప్రవీణ్, గవ్వల శ్రీను, కేమిడి ఉపేందర్, బాల్దె మైసయ్యమ, గవ్వల శ్రీనివాస్, బేజారి కేశవులు, పరశురాములు, సందీప్‌కుమార్, కర్రె రాములు పాల్గొన్నారు.

## భూ కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు




జిల్లా ఎస్‌పి కిరణ్ ఖరే

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** భూపాలపల్లి జిల్లాలో భూ కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే హెచ్చరించారు. కబ్జాలకు దిగితే ఎవరినైనా వదిలేది లేదని, భూ కబ్జాలకు గురైన బాధితులు తమ పరిధిలోని పోలిసు స్టేషన్ లో పిర్యాదు చేయాలని ఎస్పి పేర్కొన్నారు. సామాన్యులకు, పేద ప్రజలకు న్యాయం చేయడమే తమ అభిమతమని ఎస్పి వెల్లడించారు . భూ కబ్జాకు యత్నించిన భూపాలపల్లి మాజీ వైస్ చైర్మన్, కౌన్సిలర్ కొత్త హరిబాబును మంగళవారం భూపాలపల్లి పోలీసులు అరెస్టు చేసినట్లు ఎస్పి తెలిపారు. భూపాలపల్లి పరిధిలోని కాసింపల్లికి చెందిన ఓ వ్యక్తికి చెందిన జామాయిల్ తోటను ధ్వంసం చేసి కాపలాదారులపై దాడి చేసి అక్రమంగా జామాయిల్ తోటలో రోడ్లు వేసి పక్కా ప్రణాళికతో బాధితుడి భూమిని కబ్జా చేసేందుకు యత్నిస్తుండగా, బాధితుడి ఫిర్యాదుతో ఈ ఘటనపై కేసు నమోదు చేసిన భూపాలపల్లి పోలీసులు, మున్సిపల్ కౌన్సిలర్ కొత్త హరిబాబుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

## మాజీ ఎంఎల్ఏ మదన్‌రెడ్డి తోనే గ్రామాల అభివృద్ధి

**ప్రజాపక్షం/కౌడిపల్లి :** 50 సంవత్సరాలలో జరిగిన అభివృద్ధిని నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి 10 సంవత్సరాల్లో చేసి చూపించారని మదన్ రెడ్డి తోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని మండల మెజార్టీ ప్రజా ప్రతినిధులు మదన్ రెడ్డి మద్దతు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీలో చేయడం జరిగిందని పిఎసిఎస్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి వైస్ చైర్మన్ చిన్నంరెడ్డి తెలిపారు. వారు మాట్లాడుతూ నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డికి మద్దతు తెలుపుతూ కౌడిపల్లి మండలం నుండిభారీగా ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని చేరిన వారిలో మహమ్మద్ నగర్ డిసిసిబి చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ చిన్నంరెడ్డి, మాజీ ఎంపీపీ పద్మ నర్సింహారెడ్డి, మాజీ జడ్పిటిసి మాధవి దేవలనాయక్, కౌడిపల్లి తాజా మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, కౌడిపల్లి ఎంపిటిసి మంజుల శివాంజనేయులు, మండల్ కో ఆప్షన్ నెంబర్ మహ



మ్మద్ అహ్మద్, మహమ్మద్ నగర్ ఎంపీటీసీ సునీత కిషన్, తిమ్మాపూర్ తాజా మాజీ సర్పంచ్ పద్మ కిష్టయ్య, రైలాపూర్ తాజా మాజీ సర్పంచ్ కురుమశేకులు, వెంకట్రావుపేట్ మాజీ సర్పంచ్ మైసగౌడ్, చెరి తండ సర్పంచ్ రాజు నాయక్, జాజి తండా సర్పంచ్ రమేష్ నాయక్, తునికి మాజీ ఆలయ కమిటీ చైర్మన్ లు గోపాల్ రెడ్డి, చెర్ల మల్లేశం, మాజీ వైస్ ఎంపీపీ సున్నం సతీష్, ముట్రాజ్ పల్లి మాజీ ఉప సర్పంచ్ వెంకటేశం, మండల వ్యాప్తంగా ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లు గ్రామ శాఖ అధ్యక్షులు పెద్ద ఎత్తున కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం



**ప్రజాపక్షం/కొల్చారం :** కొల్చారం మండలంలో గల పోతంశెట్టిపల్లి గ్రామశివారులో దుర్గా వైన్ సమీపంలో వున్న మొదటి బ్రిడ్జ్ వద్ద మంజీర వాగులో ఎవరో గుర్తు తెలియని వ్యక్తి వాగులో పడి చనిపోయినట్లు స్థానికులు గుర్తించారు. ఈ విషయమై కొల్చారం పోలీస్ స్టేషన్ సమాచారం ఇవ్వగా మహమ్మద్ గౌస్ విచారణ చేపట్టారు. చనిపోయిన వ్యక్తి వయస్సు అందాజ 2628 వరకు ఉండును. చామన్ చాయా కలరు, 5.7 ఎత్తు, నల్లనిగడ్డం, బిస్కట్ కలర్ హాఫ్ బనియన్, బ్లూడ్రాయర్, కుడిచేతిపైన స్టార్ టైప్ గలపచ్చబొట్టు కలదు. ఒడ్డు పైన నల్లపట్టి, తెలుపు రంగు కలర్ లబ్బరు చెప్పులు మరియు ఆరెంజ్ కలర్ ఫుల్ షర్ట్, బ్లూ కలర్ పాయింట్ చాపలు పట్టే కట్టే గాలం ఉన్నవి. చాపలు పట్టడానికి వెళ్ళి ప్రమాదవశాత్తు వాగులో పడి చనిపోయినట్టు కనిపిస్తున్నది. ఎవరికైనా వివరాలు తెలిస్తే 8712657919 SIP కొల్చారం, 8712657916 CIP మేదక్ రూరల్ గార్లకు తెలుపగలరు. ఈ సంఘటనలపై కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శిగా హరీష్

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శిగా మంచినీళ్ల హరీష్ ను నియమించారుఈ మేరకు పార్లమెంటరీ ఎన్ఎస్‌యుఐ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎన్ఎస్యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ మంగళవారం నియామక పత్రాన్ని అందించారు.అనంతరం హరీష్ మాట్లాడుతూ తనను నియమించడంపట్ల రాష్ట్ర ఐటి పరిశ్రమలు,శాసన సభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.రాబో ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తానని వివరించారు. జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తదితరులు పాల్గొన్నట్లు హరీష్ వెల్లడించారు.

# పార్లమెంట్ ఎన్నికలకు 18 నుంచి నామినేషన్‌ల ప్రక్రియ

### ప్రశాంత వాతావరణంలోఎన్నికలు నిర్వ-హణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

### మెదక్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఈ నేల 18 నుంచి నామినేషన్‌ల ప్రక్రియ ప్రారంభం కానుందని,మెదక్ కలెక్టరేట్ లో నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని, మెదక్ జిల్లాలో స్వేచ్ఛయూత, ప్రశాంత వాతావరణంలోఎన్నికలు నిర్వహణకు ప్రజలు, రాజకీయ పార్టీలు, మీడియా ప్రతినిధులు, ప్రతి ఒక్కరూ సహకరించాలని మెదక్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ ల స్వీకరణ ప్రారంభం కానున్న నేపథ్యంలో కలెక్టరేట్ లోని విడియో కాన్ఫరెన్స్ హల్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, జిల్లా పౌర సంబంధాల అధికారి రామచందర్ రాజులతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఈ నెల 18 న నామినేషన్ ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కాబోతుందని, ఈ నెల 25 వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. 26న నామినేషన్ల స్క్రూటినీ చేస్తారని తెలిపారు. 29 వ తేదీ వరకు నామినేషన్లు ఉపసంహరించుకునేందుకు అవకాశం కల్పిస్తారన్నారు. అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తామన్నారు. 15 రోజులపాటు అభ్యర్థుల ప్రచారాల తర్వాత మే 13న పోలింగ్ నిర్వహిస్తారని, జూన్ 4న ఓట్ల లెక్కింపును చేపట్టి లెక్కింపు పూర్తికాగానే గెలిచిన అభ్యర్థులను ప్రకటిస్తారనీ జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసిందన్నారు. రిటర్నింగ్ అధికారుల కార్యాలయంలో నామినేషన్ ఫసిలిటేషన్ సెంటర్‌ను, నామినేషన్ పత్రాలు అందించే కౌంటర్లను, సెక్యూరిటీ డిపాజిట్ కౌంటర్లను, కంట్రోల్ రూంలను, హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు అధికారుల సమన్వయంతో గట్టి బందోబస్తును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సువిధ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నప్పటికీ అప్లికేషన్ సక్సెస్ అయిన తర్వాత వచ్చే పత్రాలపై అభ్యర్థి స్వయంగా సంతకం చేసి కాపీలను రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో సమర్పించాల్సి ఉంటుందన్నారు. నామినేషన్ దాఖలు చేయడానికి ఒకరోజు ముందే అభ్యర్థి తన పేరున ఎన్నికల ఖర్చు కోసం కొత్తగా బ్యాంకు ఖాతాను ప్రారంభించి ఖాతాకు సంబంధించిన వివరాలను ఆర్‌వో కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుందని వివరించారు. నామినేషన్ వేసే గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర పార్టీలకు చెందిన అభ్యర్థులు ఒక ప్రతిపాదకుడిని, ఇండిపెండెంట్లు, రిజిస్టర్ పార్టీలకు చెందిన అభ్యర్థులు పదిమంది ప్రతిపాదకుల సంతకాలను సమర్పించాల్సి ఉంటుందన్నారు. ప్రతిపాదకులందరు సంబంధిత నియోజకవర్గానికి చెందిన ఓటర్లయి ఉండాలన్నారు. ప్రతిపాదకులు నిరక్షరాస్యులైన పక్షంలో ఆర్‌వో సమక్షంలోనే వేలిముద్ర వేయాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. రిజర్వేషన్ అభ్యర్థుల కోసం, అభ్యర్థులు నామినేషన్‌తోపాటు కుల ధ్రువీకరణ పత్రాలను ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ధ్రువపత్రాలు అందుబాటులో లేకుంటే స్క్రూటీని సమయానికి ఆర్వో కార్యాలయంలో వాటిని అందజేయాలన్నారు. జనరల్ అభ్యర్థులు 25 వేల రూపాయలు, ఎస్సీ అభ్యర్థులు 12,500 రూపాయలు చెక్, చలానా రూపంలో సెక్యూరిటీ డిపాజిట్‌గా చెల్లించాలన్నారు. నామినేషన్లు వేసే అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ సూచనలు

**ఈ నెల 18 వ తేదీ నుంచి వ 25 తేదీ వరకు నామినేషన్ స్వీకరణ**

**ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3గంటల వరకు నామినేషన్ స్వీకరణ**

**నామినేషన్ దాఖలు చేసే సమయంలో రిటర్నింగ్ ఆఫీసర్ వద్దకు అభ్యర్థి వెంట నలుగురికి అనుమతి**

**నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థి దాఖలుకు ఒకరోజు ముందు కొత్త బ్యాంక్ అకౌంట్ చేసి ఈసికి వెల్లడించాలి**

**కొత్త బ్యాంక్ అకౌంట్ లోనే అభ్యర్థి ఖర్చు వివరాలను తెలపాలి**

**సువిధా యాప్ ద్వారా నామినేషన్ దాఖలు సదుపాయం కల్పించిన ఎన్నికల సంఘం**



**ఆన్లైన్ లో దాఖలు తరువాత పత్రాలను ఆర్ఓకు అప్పగించాలి**

**ప్రతిరోజు సాయంత్రం 3 గంటల తరువాత రోజువారీ వివరాలు వెల్లడించనున్న ఆర్ఓ**

ప్రతిరోజు నామినేషన్ పత్రాలతో పాటు అఫిడేవిట్ పత్రాలను డిస్ప్లే చేయనున్న ఆర్ఓ నామినేషన్ దాఖలు చేసిన ప్రతి అభ్యర్థి అఫిడవిట్ పత్రాలను 24గంటల్లోనే సీఈఓ వెబ్సైట్ లో పెట్టనున్న ఎన్నికల అధికారులు, నామినేషన్ కేంద్రాలలోకి 3 వాహనాలు.. అభ్యర్థితో సహా ఐదుగురికే అనుమతి, రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి 100 మీటర్ల పరిధిలోపు ఒక్కో అభ్యర్థికి సంబంధించిన 3 వాహనాలను మ అనుమతిస్తారు.

### పటిష్ట బందోబస్తు, ఎక్కడికక్కడ నిఘా

ఎన్నికల్లో ఓటర్లను డబ్బులు, మద్యం, ఇతర కానుకలతో ప్రలోభపెట్టేందుకు జరిగే ప్రయత్నాలను అడ్డుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కోడ్ను పటిష్టంగా అమలు చేసేందుకు జిల్లాలో వీడియో నిఘా బృందాలు, వీడియో వ్యూయింగ్ టీమ్‌లు, అకౌంటింగ్ బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, స్టాటిక్ సర్వెలియన్స్ లో ఖర్చుల పర్యవేక్షణ బృందాలు క్షేత్ర స్థాయిలో పని చేస్తున్నాయని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి మద్యం, నగదు ప్రలోబపరిచే వస్తువులు సరఫరా కాకుండా జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి పటిష్ట నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, అట్టి చెక్ పోస్ట్ ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో ఎలక్షన్ సూపరిండెంట్ హర్దీప్ సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ సభకు తరలివెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు



100 డీసీఎంలు, కార్లు 3వేలకు పైగా తరలి వెళ్లిన కార్యకర్తలు

**ప్రజాపక్షం/నర్సాపూర్ :** చలో సుల్తాన్పూర్ ప్రజా ఆశీర్వాద సభకు మంగళవారం మండల కేంద్రమైన నర్సాపూర్.తో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మండల పార్టీ అధ్యక్షులు సారా రామ గౌడ్, సిడిసి మాజీ చైర్మన్ దుర్గా రెడ్డి వైస్ ఎంపీపీ నవీన్ గుప్తా ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు. ఆయా గ్రామాల అధ్యక్షులు మాజీ సర్పంచులు ముఖ్య నాయకుల కార్యకర్తలు 50 కి పైగా డీసీఎంలు 100కు పైగా కార్లు ఇతర వాహనాలలో సుమారు 3వేలకు పైగా కార్యకర్తలు నాయకులు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు సభకు తరలి వెళ్ళినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నయీముద్దీన్, మండల వైస్ ఎంపీపీ నర్సింగ్ రావు, ఆప్షన్ నెంబర్ మన్సూర్, సింగేపల్లి గోపి, బాల్ రెడ్డి, రింగుల ప్రసాద్, జ్ఞానేశ్వర్, సత్యం గౌడ్, పంబల బిక్షపతి, రామ్ చందర్, సూరారం, నరసింహులు శేఖర్ తదితరులున్నారు.

# సిబ్బందిని పెంచాలన్న ఇఎస్ఐ డిస్పెన్సరీ స్టాఫ్

**ప్రజాపక్షం/ సదాశివపేట :** సదాశివపేట సమీపంలో కొత్త పరిశ్రమల స్థాపన కారణంగా ఐపిలు ,ఎఎఫ్ ఎస్ జోడింపులు విపరీతంగా పెరిగాని సదాశివ పేట ఈఎస్ఐ డిస్పెన్సరీలో సిబ్బంది తక్కువ సంఖ్యలో ఉన్నందున ప్రస్తుతం ఉన్న ఈఎస్ఐ డిస్పెన్సరీ సిబ్బంది రోగులకు సరిగాసేవలు ఇ వ్వలేక పోతున్నారని, ఈ విషయాన్ని పరిశీలించి సిబ్బంది పెంచాలని (DOIMD) ముషీరాబాద్ కు వినతి పత్రం వ్రాసి ఈ రోజ ఎంఆర్ ఎఫ్ యూనియన్ అధ్యక్షులు హుగ్గెల్లి రాములన్న ఆదేశాల మేరకు యూనియన నాయకులు సదాశివపేట ఈఎస్ఐ డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జిమ్మా కు ఇవ్వడం జరిగింది.

# స్వార్థ రాజకీయాల కోసం పార్టీ మారుతారు

**ప్రజాపక్షం/నర్సాపూర్ :** నర్సాపూర్ పట్టణంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి గృహంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి సుల్తాన్పూర్ లో నిర్వహింస్తున, భారీ బహిరంగ సభకు నర్సాపూర్ నియోజకవర్గం నుండి దాదాపుగా అన్ని మండలాలు కలిపి 25 వేల మందితో సభకు తరలి వెళ్లడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా నిన్న పార్టీ నుంచి కొంతమంది కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిపై పరోక్షంగా విమర్శించడం జరిగింది. కొంతమంది స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమే టిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోనికి మారారని కాంగ్రెస్ పార్టీలో చేరిన వారంతా అవినీతి ఆరోపణల్లో కురుకుపోయిన వారేనని అటువంటి వారితో తమ పార్టీకి ఎలాంటి నష్టం లేదని తెలిపారు. చాలా తక్కువ మంది పార్టీ లో నుండి గ్రామాల్లో నాయకులు మాత్రం పోయారుమ కార్యకర్తలు అలాగే ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అబద్ధపు ప్రచారం 6 గ్యారంటీలు ప్రజలను నట్టేట ముంచాయని అన్నారు. అదేవిధంగా రైతు రుణమాఫీ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన మాట డిసెంబర్ 9న చేస్తానని చెప్పడంతో ప్రజలు మోసపోయి ఓట్లు వేశారు. అదేవిధంగా ఉచిత కరెంటు బిల్లులు ఒక్క నెల మాత్రమే రాలేదు మళ్ళీ ఇది నేలలో ఇవ్వడం జరుగుతుంది. రైతుబంధు గృహ లక్ష్మి నిరుద్యోగ భృతి వంటి వాగ్దానాలు చేసి నా కాంగ్రెస్ నాయకులు మాట తప్పి పోయారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రం గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు భోగ శేఖర్, నరసింహులు, గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# సుమారు 500 టన్నుల పిడిఎస్ రైస్ 3 లారీలు, డిసిఎం సీజ్

### జిల్లా ఎస్‌పి చెన్నూరి రూపేష్

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :** ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ప్రభుత్వ పంఫిణి పిడిఎస్ రైస్ పక్కదారికి మళ్లిస్తున్న వ్యక్తులను టాస్క్ పోర్స్ పోలీసులు సుమారు 500 టన్నుల పిడిఎస్ రైస్ ,3 లారీలు , డిసిఎం ను అందుపులోకి తీసుకొని సీజ్ చేశారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్లో జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న వివిధ రకాల అసాంఘీక ,చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలను అరికట్టేందకు జిల్లాలో స్పెషల్ టాస్క్ పోర్స్ పోలీసు బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అక్రమ మద్యం కల్తీ పాలు, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా పై ప్రత్యేక దృష్టి సారించిన టాస్క్ పోర్స్ పోలీసులు బృందాలు విస్తృత స్థాయిలో నిర్వహిస్తున్న దాడులలో సివిల్ సప్లయ్ ఆద్వర్యంలో నిర్వహించినా సంయుక్తంగా ఆపరేషన్ లో బిడిఎల్ భానూర్ పోలీసు స్టేషన్ పరిధిలో గల పాశ మైలారం గ్రామంలో అక్రమంగా నడుపుతున్న ఒక రైస్ మిల్లును తనిఖీ చేయగా అధిక మొత్తంలో సుమారు 500 టన్నుల పిడిఎస్ రైస్ ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. వివరాలోనికి వెళితే బోదన్ టౌన్ ,నిజామాబాద్ జిల్లాకు చెందిన ప్రభాకర్ రెడ్డి అనే వ్యక్తి గత కొంత కాలంగా రైస్ మిల్లును నడుపుతూ ప్రభుత్వం నుండి వడ్లను కొనుగోలు చేసి తన రైస్ మిల్లులో వడ్లను ఆడించి ప్రభుత్వ పంఫిణి పిడిఎస్ గా మార్చి ఎఫ్ సిఐ గోదాంకు పంపించడం జరుగుతుంది. ఇదే అదనుగా చేసుకొని ప్రభాకర్ రెడ్డి అనేవ్యక్తి రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుండి ప్రభుత్వ పంపిణి చేసినటువంటి పిడిఎస్ రైస్‌ను తక్కువ ధరకు కొనుగోలు చేసి వాటిని క్లిస్ చేసి మని బ్యాగ్‌లలో నింపి ఎప్‌సిఐ మార్క్ ముద్రించి యాదావిదిగా ఎఫ్‌సిఐ గోదాంకు పంపవలసిన రైస్ తో కలిపి పంపిస్తూ అధిక లాభాలను ఆర్జీస్తున్నాడు. తన అక్రమ వ్యాపారానికి తరుచూ పోలీసుల చెక్కింగ్ ల నుండి తప్పించుకోవడానికి సంగారెడ్డి జిల్లాలోని పాశమైలారం అధిక పరిశ్రమలు కలిగి ఉన్నందున పోలీసులకు అనుమానం రాకుండా ఉంటుందని బావించి ,పాశమైలారం, గ్రామంలో ఒక ప్లాట్‌ను లీజుకు తీసుకొని అందులో అక్రమ రైస్ మిల్లును ఏర్పాటు చేసి బోదన్ లో రైస్ మిల్లులను నడిపిన అనుభవమున్న నిండైల రవి అనే వ్యక్తిని నియమించుకొని సమాచారం బయటకు పోక్కకుండా 15బీహర్ కార్మికులను పెట్టుకుని తన అక్రమ వ్యాపారాన్ని ప్రారంభించాడు . రాష్ట్ర నలుమూలల నుండ కొనుగోలు చేసిన అక్రమ పిడిఎస్ రైస్ ను క్లీన్ , చేసి మని బ్యాగులో నింపి ఎఫసిఐ మార్క్ ముద్రించి లారీలలో లోడ్ చేసిన అనంతరం బోదన్ లో గల రైస్ మిల్లుకు పోన్ ద్వారా సమాచారం ఇచ్చి అట్టి లారీ నెంబర్ తో ఎఫ్‌సిఐ పై బిల్లును వినాయక ట్రేడర్స్ రాంపూర్ ,అదిలాబాద్ పేరు మీద తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లయ్ గోదాం ఇచోచడా అదిలాబాద్‌కు వెళుతున్నట్లుగా తయారు చేసా వాటప్స్ ద్వారా తీసుకొని రాష్ట్రంలో ఆదిలాబాద్ పిచ్చోడా వంటి పలు ప్రాంతాలకు తరలించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వంచే ప్రజలకు పంఫిణి చేయవలసిన పిడిఎస్ రైస్ ను అక్రమంగా కొనుగోలు చేసి ప్రభుత్వం ఆదాయానికి గండి కొడుతూ వంటి పలు ప్రాంతాలకు తరలించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం చే ప్రజలకు పంఫిణి చేయవలసిన పిడిఎస్ రైస్ ను అక్రమంగా కొనుగోలు చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ఎఫ్‌సిఐ రైస్ తో కలిసి అమ్ముతున్న పిడిఎస్ రైస్‌ను స్వాదీనపరుచుకొని పిడిఎస్ రవాణాలో ఉపయోగించే 3 లారీలు, 4 డిపిఎం సీజ్ చేసి నిందతుడు ప్రభాకర్ రెడ్డి పరారీలో అండగా పాశమైలారం రైస్ మిల్లును నడుపుతున్న రవిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరుగుతుందన్నారు. సీసీయస్ ఇన్స్పె క్టర్ కిషోర్, ఇన్స్పెక్టర్ శేఖర్ , సిబ్బందని ఎస్పీ అభినందించారు.

# ఎన్నికల లబ్ధి కోసమే ఎస్‌సి వర్గీకరణపైసిఎం ప్రకటన



**ప్రజాపక్షం/వెల్దుర్తి :** ఎన్నికల లబ్ది కోసమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణపై ప్రకటన చేశారని ఎమ్మార్పిస్ జాతీయ నాయకులు యాదగిరి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన మాసాయిపేటలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణచేసి తీరుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనడం దయ్యాలు, వేదాలు వల్లించినట్టే ఉందన్నారు. గతంలో వర్గీకరణ చేసే అవకాశం,అధికారం ఉండి కూడ కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎస్సీ రిజర్వుడు పార్లమెంట్ స్థానాల్లో ఒక్క సీటు కూడా మాదిగలకు కేటాయించక మాదిగలను మోసం చేసిందన్నారు. మాదిగలకు చేసిన మోసాన్ని కప్పిపుచ్చుకోడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంద కృష్ణ మాదిగపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాన్ని గ్రహించిన మాదిగలు ఆపార్టీకి దూరం అవుతుండడంతోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉలిక్కిపడి పచ్చి అబద్దాల ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిస్ జిల్లా అధ్యక్షులు యాదగిరి, మాదిగ జర్నలిస్టుల ఫోరం సీనియర్ నాయకులు శ్రీనివాస్, సర్వరాములు తదితరులు ఉన్నారు..

# 54 టన్నుల 540 కిలోల అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

## నలుగురిపై కేసు నమోదు

## జిల్లా ఎస్‌పి బాలస్వామి

**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నారన్న సమాచారం మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు అల్లాదుర్గం మండలంలో 54 టన్నుల రేషన్ బియ్యం పట్టుకుని సీజ్ చేశారు. మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని గడి పెద్దాపూర్ గ్రామ శివారులో సోమవారం టాస్క్ ఫోర్స్ అధికారులు 161 జాతీయ రహదారిపై తనిఖీలు నిర్వహించగా ఒక లారీ రెండు డిసిఎంలు ఒక బులెరా వాహనాలలో బియ్యం బస్తాలను తరలిస్తుండగా వాటిని టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు. ఆ వాహనాలను స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీ బాలస్వామి ప్రెస్ మీట్ నిర్వహించి పూర్తి వివరాలను వెల్లడించారు. వివరాల్లోకి వెళితే గడి పెద్దాపూర్ గ్రామ శివారులో జాతీయ రహదారిపై అక్రమ రేషన్ బియ్యం ను వాహనాలలో తరలిస్తున్నారని పక్క సమాచారం మేరకు టాస్కోఫర్స్ అధికారులు తనిఖీలు నిర్వహించగా నాలుగు వాహనాల్లో 54 టన్నుల 540 క్వింటాళ్ల రేషన్ బియ్యం ను తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. బీదర్ ఆమనగల్ నిజాంపేట్, వరంగల్ జిల్లా, రంగారెడ్డి జిల్లా, కొందుల్ నుండి రేషన్ బియ్యం వస్తున్నట్లు తెలిసిందని వివరాలను ఎస్పి వెల్లడించారు. పట్టుకున్న బియ్యం విలువ సుమారు 10 లక్షల 80 వేల రూపాయల వరకు ఉంటుందని తెలిపారు. సీజ్ చేసిన వాహనాల విలువ మొత్తం 23 లక్షల రూపాయలు



ఉంటుందని తెలిపారు. ముగ్గురు లారీ డ్రైవర్లు రైస్ మిల్ యజమాని మొత్తం నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్పీ బాలస్వామి వెల్లడించారు. మిల్లర్లు ఎవరైనా అక్రమాలకు పాల్పడితే మాకు సమాచారం అందించాలని వారి పేర్లు గోప్యంగా ఉంచబడుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి డాక్టర్ రాజేష్, సీఐ రేణుక రెడ్డి, ఎస్సై ప్రవీణ్ రెడ్డి, టాస్కోఫర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముడు ఆదర్శనీయుడు

### మాజీ మంత్రి హరీష్‌రావు



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** ఎంఎల్‌ఎ హరీష్‌రావు ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామనవని పర్వదినాన్ని భక్తి శ్రద్దతలో జరపుకోవాలని ఆకాంక్షించారు. హక్కుల కంటే బాధ్యత గొప్పదన్నది రామ తత్వం ,కష్టంలో నడువాలన్నదే సీతాతత్వం అన్నారు. శ్రీరాముడు కష్టాల్లో మనోనిబ్బరం కోల్పోకుండ ముందుకు సాగి విజయం సాధించారన్నారు. శ్రీరామున్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు నడువాలన్నారు. మానవ అవతారమూర్తులైన సీతారాముల ధర్మసంస్తాపనకు నిలువుటద్దంగా నిలిచారని స్పష్టం చేశారు. శ్రీరాముని అనుగ్రహమే అన్ని రంగాల్లో పురోభివృద్ధి సాధించాలన్నారు. ఈయేడు వర్షాలు సమృద్దిగా కురిసి రైతులు ఆనందంతో పాడి పంటలతో వర్ధిల్లాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## ఎంపి అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డికి ఘోర అవమానం

### బిఆర్ఎస్‌ప్రచార రథానికి చెప్పుల దండ వేసిన బిఆర్ఎస్ నేత



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** మెదక్ బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డి ప్రచార రథానికి చెప్పుల దండ వేసిన సంఘటన సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం కాసులబాద్ గ్రామంలో మంగళవారం జరిగింది. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డి ప్రచార రథం వచ్చింది. గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న ఇదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ బూత్ అధ్యక్షుడు, తెలంగాణ ఉద్యమ కారుడు రంగమైన యాదగిరి కుటుంబ సభ్యులతో కలసి ఇంటి ముందున్న ప్రచారరథాన్ని అడ్డుకొని చెప్పుల దండ వేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. గతంలో సిద్దిపేట కలెక్టర్‌గా వెంకట్రామ్‌రెడ్డి ఉన్నప్పుడు కాసులబాద్ గ్రామ శివారులోని వ్యవసాయభూమి విషయంలో తనకు కాకుండ మోతే గ్రామానికి చెందిన కొంతమందికి సహకరించరనే కోపంతో చెప్పుల దండ వేసినట్లు గ్రామస్తులు భావిస్తున్నారు.

## నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టండి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జిల్లాలో సాగు,తాగునీటి ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆర్‌డబ్ల్యూ ఎస్,పంచాయితి రాజ్ అధికారులను ఆదేశించారు.మంగళ వారం జెడ్పీ కార్యాలయంలో జెడ్పీ వైస్ చైర్ పర్సన్ కల్లెపు శోభ అధ్యక్షతన స్థాయి సంఘాల సమావేశం నిర్విహించారు.ఈ సమావేశాలకు ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ ఎండకాలంలో నీరు లేక ఎండిపోయిన పంట పొలాల నష్టాన్ని వ్యవసాయ అధికారులు అంచన వేయాలని ఆదేశించారు.జిల్లాలోని నీటి సరఫర కోసం ప్రత్యేక శ్రద్ద కనబరచాలని చూచించారు. పాడైన బోర్లను రిపేరు చేయాలని వాటి మరమత్తుపనులు చేయడానికి నిధులు ఉన్నాయని అన్నారు.అధికారులు అంచనాలు వేసి పనులు ప్రారంభించాలని సంబందిత శాఖల అధికారులను ఆదేశించారు.అన్ని శాఖల అధికా



రులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.కరెంట్ సమస్య ఉండకుండా విద్యుత్ శాఖ అధికారులు అంకిత భావంతో పనిచేయాలని కోరారు.మంచిగా పనిచేసే అధికారుకు ప్రజల్లో మంచి గుర్తింపు ఉంటుందని వారు ప్రజలకు దగ్గరవుతారని అలాంటి అధికారులను అభినందిస్తామని అన్నారు. కొంత మంది అధికారు లు సమావేశానికి హాజరు కాక పోవడంతో వారిపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో జెడ్పీ సిఈవో విజయ లక్ష్మి ,జెడ్పీటిసి పులి తిరుపతి రెడ్డి పాల్గోన్నారు.

## వైభవంగా రేణుక మాతా అభిషేకం



**ప్రజాపక్షం/కొల్చారం :** రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలతో అందరు చల్లగా ఉండాలని రాచర్ల సంధ్య ప్రవీణ్, పాల్వంచ అరుణ కృష్ణ గౌడ్, (ఎంపిటిసి) గౌడ్, హన్ మాన్ సింగ్ దంపతులు కోరుకున్నారు. అమ్మను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాలని స్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 16వ మంగళవారం శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో రాచర్ల సంధ్య ప్రవీణ్ పఠాన్ చెరువు, పాల్వంచ అరుణ కృష్ణ గౌడ్ (ఎంపీటీసీ), హన్ మాన్ సింగ్ కూకట్ పల్లి, దంపతులుచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక, అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ, సాగరికల మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మి నర్సిములు, సూపరింటెంట్ విట్టల్ నాయక్, ఏపీఓ మైపాల్ రెడ్డి, రామకృష్ణ గౌడ్, దుర్గా గౌడ్, సంగమేశ్వర్, ప్రభాకర్, దేవన్న గారి శేఖర్, కృష్ణమూర్తి, భాస్కర్, మాజీ ఉప సర్పంచ్ చెన్నయ్య, మహేశ్వర్ రెడ్డి, రామాగౌడ్, పాపగౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, అరుణ్ గౌడ్, చక్రదర్ గౌడ్ పాల్గొన్నారు.

## శంకరయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**ప్రజాపక్షం/కొహెడ :** కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్యాల శంకరయ్య మరణం పార్టీకి తీరనిలోటని కొహెడ మాజీ జెప్పిటిసి బండిపల్లి నారాయణ అన్నారు.మంగళవారం సిద్దిపేట జిల్లా కొహెడ మండలం, కూరెల్ల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకరయ్య మృతిదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాల రాజకీయ అనుభవంతో క్రమశిక్షణ కలిగిన మంచి నాయకుడు శంకరయ్య వడదెబ్బకు మృతి చెందడం పార్టీకి తీరనిలోటు అన్నారు.కుటుంబ సభ్యులు మనోధైర్యాన్ని కోల్పోవద్దని తమకు అండగా ఉంటామని చెప్పారు.ఈ




కార్యక్రమంలో కొహెడ మాజీ సర్పంచ్ గొరిట్యాల లక్ష్మ ణ్, మాజీ సర్పంచ్ భీమ్‌రెడ్డి మల్లారెడ్డి, చింతకింది శంకర్, ముంజ తిరుపతి, గాజుల రవీందర్, ఎమ్‌డి అంకుస్, ముంజ శ్రీనివాస్, నగునురి శ్రీనివాస్, కనుకరెడ్డి, రవీందర్, మహేందర్‌రెడ్డి, రజినీకాంత్ సింగారయ్య, అమరేందర్‌రెడి పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక డంపు స్వాధీనం..

**ప్రజాపక్షం/బెజ్జంకి :** మండల పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామ శివారులో గుర్తు తెలియని వ్యక్తులు అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపును మంగళవారం సిద్దిపేట టాస్కఫోర్స్ పోలీసులు దాడి చేసి 2 వందల టన్నుల ఇసుకను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం టాస్కఫోర్స్ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకండా అక్రమంగా ఇసుక, పిడిఎస్ బియ్యం రవాణ్త, గంజాయి



వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, తదితర అసాంఘీక కార్యకలపాలకు పాల్పడితే చట్టపరమైనా కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.

## పాఠశాలలకు మహర్దశ



**ప్రజాపక్షం/ సదాశివపేట :** నలబైఐదు పాఠశాలలకు మహర్దశ వచ్చిందని మండల విద్యాధికారి డి. అంజయ్య అన్నారు. మంగళ వారం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలతో సమావేశం ఏర్పాటు చేసి 45 పాఠశాలలకు 1 కోటి 56 లక్షల 20 వేలతో మౌలిక వసతుల ఏర్పాటు చేసుకోవాలని డి. ఈ రాంకుమార్ ఎంపిడిఓ లక్ష్మి ఎంఈఓ అంజయ్య ఏపిఎం నర్సింలు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులు వెంటనే ప్రారంభించి పాఠశాల పునః ప్రారంభం జూన్ 12 లోగా అన్ని పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. త్రాగు నీటి వసతి మరుగుదొడ్ల రీపేరు ,విద్యుదీకరణ భవనం మైనర్ రీపేర్ చేసుకోవాలని తెలిపడం జరిగింది. అన్ని వస్తువులు నాణ్యమైనవి ఉపయోగించాలని, కాంప్లెక్స్ ప్రధానోపాద్యాయులు 45 పాఠశాల ప్రధానోపాద్యాయులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మెన్లు పరిశీలించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈలు లక్ష్మ య్య ప్రవీణ్ కుమార్ రెడ్డి, ప్రధానోపాద్యాయులు పాఠశాలలు చైర్మన్ లు సీఆర్పీలు పాల్గొన్నారు.

## జమాత్ ఇస్లామ్ హింద్ ఈద్ మీలాప్‌లో ప్రసంగించిన పులి మామిడి రాజు




**ప్రజాపక్షం/ సదాశివపేట :** జమాత్ ఇస్లామి హింద్ ఈద్ మీలాప్ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ప్రసంగించారు. ఈ సందర్భంగా పులి మామిడి రాజు రంజాన్ అనేది ముస్లింకు పవితర మాసమని ఇట్టి రంజాన్ మాస ముస్లీం సోదర సోదరీ మణులు భక్తి శ్రద్దాలతో ఉపవాస దీక్షను చేపడతారని తెలియజేశారు. ప్రతి రోజు సాయంత్రం నమోజ్ చేసిన అనంతరం ఇఫ్తార్ విందుల ఏర్పాటు చేయడం అందులో అన్ని మతాల వారు పాల్గొనడం సంతోషమని వారు తెలియజేశారు. మన భారత దేశంలో అన్ని కులాల వారు కలిసి ఉన్నట్లు ఇతర దేశాలలో ఉండరని భారత దేశం భిన్నత్వంలో ఏకత్వం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కుల పెద్దలు ,వివిధ పార్టీల నాయకులు కుల సంఘా నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



### జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** వేసవిలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు.మంగళవారం మండలకేంద్రంలోని దుబ్బగుడం, మండలంలోని బొమ్మాపూర్ ఎస్సీ కాలని,రాపెల్లికోట,గ్రామాలను సందర్శించి గ్రామాలలో నీటి సరఫరాను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో మంచినీటి ఎద్దడి లేకుండా వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.రాబోయెా మూడు నెలలు మంచి నీటి ఎద్దడి లేకుండా పైప్ లైన్లలో ఎక్కడా సమస్యలు లేకుండా మంచినీటి సరఫరా జరిగేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు.ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, ఎంపిడిఓ ప్రసాద్,మిషన్ భగీరథ ఇంజనీర్లు,పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.